R. No. M. 3152.

NARASIMHAM,
News Representative,
CUDDAPAH M. & S. M. RY.

8 పేజీలు అర్ధణా.

ప్రతిగ్రామం పత్రికల్లో నిండాలె. ప్రతిఒక్కరు చదువుకోవాలె, ఆనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నంపెట్టేది నేను-

తిండిలేక మలమల మాడి చచ్చేది నేను-

—రైతు.

సంవత్సర చందా రు 3

—

పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 10—9—37. | సంచిక 37

## వెంకటగిరిలో 15 వేల ప్రజలు వంటచెరుకు లేక విలవిలలాడుట.

### ప్రభుత్వంవారు వెంటనే జోక్యము కలిగించుకొననిచో పరిస్థితులు తీవ్రరూపము దాల్చగలవు.

ఆనాదిగా వెంకటగిరి ప్రజలేగాకుండా జమీనులోని గ్రామాదుల రైతులందరుకూడ అడవులు సమీపమునకే యుండుటచే జమీందారుని ఉత్తర్వులేకుండా ఉచితంగా ఎండుకట్టెలు, బీర, బిక్కి, ఈత, తుమ్మ మొదలగు పండ్లను, పీచు పుల్లలు, విస్తరాకులను అడవులలో తెచ్చుకొను ఆచారము కలదు. ఇప్పటికిని కొందరు తెచ్చుకొనుచునే యున్నారు ప్రస్తుతపు జమీందారుగాని వీరి పూర్వీకులుగాని ఎప్పుడును ఆక్షేపించి అటకాయించినదిలేదు. కూలివాలి చేసుకొని జీవించు ప్రతికుటుంబము వారును వంటచెరకును అడవుల నుండి ఉచితంగా పర్మిట్లులేకనే తెచ్చుకొనుచుండిరి.

వెంకటగిరిలోని కసాడి అరవమాలలు, ఏనాదులుకూడ తరతరములుగా ఉచితంగా జమీందారుని ఉత్తర్వులేకుండా అడవులనుండి ఎండుకట్టెలను తెచ్చి గ్రామములో అతిచౌకగా కూలి మాత్రము గిట్టునట్లు చూచుకొనుచు విక్రయించుచుండిరి. 15 వేల జనాభాగల వెంకటగిరిలోను కేవలం అరవమాలలపైనను, ఏనాదులపైనను కట్టెలకు ఆధారపడి యుండెను.

రైతుఉద్యమాన్ని, కాంగ్రెసు ఉద్యమాన్ని అరికట్టునుద్దేశ్యములో ఉచితముగా కట్టెలను తెచ్చుకొను ఆచారమును అరికట్టుట గాకుండా, అవిధేయులగువారికి పర్మిట్లనుకూడా ఇచ్చుట నిరాకరించుటవలన అనేక కుటుంబాలకు చెప్పరాని కష్టము కల్గినది. ఇన్ని ఇబ్బందులు పెట్టినను, పెట్టుచున్నను రైతు ఉద్యమము చావలేదు. కాంగ్రెసు సభలలో రైతుసభలలో, జరుగుచున్న గందరగోళములు పాఠకమహాశయులకు తెలసియే యున్నవి.

ఆనాదిగా అతిచౌకగా కట్టెలుతెచ్చి అమ్ముకొనుచుండిన అరవమాలలు కట్టెలు తెచ్చుకొనకూడదని ఎస్టేటువారు అటకాయించిరి. ఈ విషయం క్రిమినల్, సివిల్ కోర్టులదాకా ఎక్కెను.

జమీందారు 15 వేల ప్రజలకు కట్టెలను సరఫరా చేయనియెడల ప్రభుత్వంవారు ఆక్షేపించెదరను భయముతో గ్రామాల, డిపోలలో కొద్దిగా కట్టెలను పెట్టియుంచి, విధేయులు అవిధేయులను విచక్షణలో కట్టెం సప్లయి చేయబడుచుండెను. స్వల్పకాలి దొరకక ప్రజలు డబ్బుపెట్టి కట్టెను కొనజాలక [illegible]చున్నారు.

గత అసెంబ్లీ [illegible]కలలో కుమారదొర నము అభ్యర్థికి ఓట్లు లేదం [illegible] ఓడిపోయినప్పటినుండియు కట్టెలబాధ మరింత అధికమైనది. డిపోలకు ఏ కొలది పచ్చికట్టెలబండ్లు వచ్చినను వాటిని ముఖ్యంగా వారి అభిమానులకు మాత్రము ఇచ్చుచున్నారు. కొద్దిగా మిగిలిన విక్రయించుచున్నారు. కాపా నాకొర్లకుమాత్రం పర్మిట్లనిచ్చి అడవులనుండి కట్టెలను బండ్లతో తోలించుచున్నారు. ఒక్క కట్టెపుల్లయైనను గ్రామంలోనికి రాకుండా చుట్టుపట్ల ఏనాదులను చాల నిర్బంధించుచున్నారు.

అరవమాలలు కట్టెలుతెచ్చి విక్రయించకూడదని 144 సెక్షను ప్రయోగింపబడెను. ఇందువలన కట్టెలబాధ మరీ హెచ్చినది. వేల కుటుంబాలు కట్టెలు పడుబాధ వర్ణనాతీతము. ఆకటికోర్చుకొనలేక ఇండ్లు, పందిళ్లు సామానంతయు, అగ్నికి ఆహుతియగుచున్నవి. ఈవిధంగానుమారు ఒక్క సంవత్సరంపైగా జరుగుచుండినను, ముఖ్యంగా రెండు నెలలుగా నిర్బంధములు తీవ్రరూపము దాల్చుచున్నవి. ఇందువలన కాంగ్రెసువారు, కాంగ్రెసభిమానులు, రైతుఉద్యమాభిమానులు ఎక్కువగ బాధపడుచున్నారు. ఇవే పరిస్థితులు మరి కొంతకాలముండిన ఆకలిబాధకు తాళజాలక ఏపరిస్థితులు సంభవించునో ఎవరు చెప్పగలరు? కాన వెంటనే ప్రభుత్వంవారు జోక్యముకలిగించుకొనవలసియున్నది.

ప్రజల యిబ్బందులను ప్రభుత్వంవారికి తెలుపుకొనుటకుగాను 6 తేదీన వెంకటగిరిలో సుమారు మూడువేలమంది ప్రజలు సమావేశమై ఈ క్రింది తీర్మానములు గావించి, ప్రభుత్వంవారికి కాంగ్రెసువారి ద్వారా పంప నిశ్చయించిరి.

#### తీర్మానములు.

1. ఈ గ్రామమునకు అవసరమైన కట్టెలను ఏలాంటి యిబ్బందులులేక పొందగలుగుచుండిన అవకాశములను అరికట్టి ముఖ్యముగా వెంకటగిరి కాంగ్రెసువారిని, వారి అభిమానులను లోబరచుకొని కాంగ్రెసు సంఘమును అణచుటకై, ప్రజలుకూడ కాంగ్రెసునకు వోట్లనిచ్చినారను నెపముతో ప్రజలందరిపైనను చలసాధింపు తలంపుతో వెంకటగిరి జమీందారు స్వయముగా కట్టెలడిపోను పెట్టి విక్రయించడము ప్రారంభించిన చర్యవల్ల ప్రజలకు కట్టెలు దొరకకుటలో చెప్పరాని ఇబ్బందులు కలుగుచున్నందున సదరు జమీందారుని చర్యను ఈ సభవారు నిరసించుచున్నారు.

2. శ్రీ ప్రభుత్వమువారు ప్రజలు వంటకు కట్టెలులేక దుఃఖములతో పడు యిబ్బందుల విషయమై తక్షణమే విచారించి పూర్వముండిన సౌకర్యములను కలుగచేయవలసినదిగా ఈసభవారు ప్రార్థించుచున్నారు.

3. శ్రీ గవర్నమెంటువారు వుదాసీనత వహించి అట్లు త్వరలో సదుపాయములు కలుగజేయనియెడల ప్రాణముల కాపాడుకొనుటకై అటవీ సత్యాగ్రహమే శరణ్యమని భావించుచున్నారు.

కాన పై తీర్మానములు చాల ముఖ్యమగుటచేత శ్రీ గవర్నమెంటువారు తీవ్రపరిస్థితులు ఉదయించకముందే తక్షణము జోక్యము కలుగజేసికొని ఈ వేలకొలది, దీన, నిస్సహాయులగు ప్రజల రక్షింప మిక్కిలి ప్రార్థించుచున్నాము.

—చిత్త గురునాథం.

### పశువుల మొఱ



రాజాజీ!

"దండాలందోయి మే మందలేమందోయిబాబు ॥దం॥
ఈ దుండగీడు జమీందారీ లుండెనేని బ్రతుకలేము ॥దం॥

ఏటి కేటి కట్టంచెలశిస్తు హెచ్చుజేశారండి బాబో!
కాదుగూడదంటె మమ్ము కాలుమెదపనీరు బాబు ॥దం॥

"అవిధేయు"లంట యీాళ్ల మ్మాకడుపునూడ బాబు!
సవిధేయులచెవులుగూడ సాగదీశారండి బాబు ॥దం॥

పుల్లరి సల్లరి తీసివేసి పుణ్యంగట్టుకోండి బాబు,
ఎల్లకృషికి మూలమంత్రం యేమేనండి నిజముబాబు ॥దం॥"

—పశుబృందం.

# జమీన్ రైతు


## పల్నాడు వినుకొండ రైతుల దుస్థితి.

గుంటూరుజిల్లా రైతుసంఘాధ్యక్షులగు గోగినేని లక్ష్మీనారాయణగారు యిట్లు ప్రకటించుచున్నారు:—

పాటుపుచ్చుకొను చేయనంతవరకు కేవలము రైతులకుటుంబ కర్చుల కుపయోగపడుచుండలేదు. వర్షములు లేకుండుటను, 1928 నుండి ధరలు భూస్థితిగా పడిపోవుచుండుటను, యీప్రాంతముల రైతులు పడుచున్న బాధలు చూచినగాని బోధపడవు. పశువులకు గ్రాసము అసలేలేదు. తినుటకు కొన్ని కర్రా పంటలుకూడా పూర్వముకంటే చాలా తక్కువగా పండుచున్నవి. రెండుపూటలు తిండి, పశువులకు అవసరమగు గ్రాసము లేక 100 కి డెబ్బదిమంది భరింపరాని దారిద్ర్యములో మునిగి తేలుచున్నారనుటలో అతిశయోక్తి లేదు. అడవులఫాద మరింత కష్టముగా వున్నది. గడెకు రు 1-0-0, ఆవుకు 0-8-0, గొర్రెకు 0-6-0 బందె వసూలుచేయుచున్నారు. అడవులకు పశువులను పోనివ్వకున్నందున కొన్నిచోట్ల తాగుటకుకూడా నీరులేక పశువులు అల్లాడిపోవుచున్నవి. ఇంక ఫారెస్టు వుద్యోగుల కాఠిన్యమును గురించి వేరే చెప్పనవసరములేదు. 1931 ఫారెస్టు సత్యాగ్రహంలో వసూలుచేయబడ్డ జరిమానాలు తిరిగి కాంగ్రెసు ప్రభుత్వం వాపసుచేయునని ఆశతోనున్నారు.

## నెల్లూరు తాలూకాలో కలరా

గతవారంలో నెల్లూరు (బిట్ 1) మైపాడు, షాక్ ఆములూరు, ముత్తుకూరు, చిన్న చెరుకూరు పెల్లంటి, వెలగానిపల్లి, వరిగొండ, మైనాపురం, గోదూరు, నిడిముసలి గ్రామాలలో కలరా తగిలినది. వెంటనే హెల్తుఇన్స్పెక్టరు వెళ్లి చికిత్స చేసిరి. 1278 మందికిఇనాక్యులేషన్ చేసెను 8 తేదీవరకు 70కలరా మందికి తగిలెను. 46 గురు మరణించిరి ఆయాగ్రామములలో తగ్గిపోయినది. చిన్న చెరుకూరు, వరిగొండ, మైనాపురం, గోదూరు, నిడిముసిలి గ్రామములలో మాత్రము యింకను వున్నది.

హెల్తు యిన్స్పెక్టరుగారు ప్రతిగ్రామమునకు సమాచారము తెలిసినవెంటనే వచ్చి అవసరచర్య గైకొనుచున్నారు. వాక్సినేషన్ వర్కరు యిన్స్పెక్టరు ప్రత్యేకంగా నియమింపబడిరి. కాని ప్రజలు కలరా దాడచూపినవెంటనే వాచినెట్టక అధికారులకు తెలుపవలెను.

—ఒక విలేఖరి.

ఒరిస్సా అసెంబ్లీలో ప్రభుత్వోద్యోగులకు ఖద్దరు యూనిఫారములను సప్లయిచేయవలెనను తీర్మానము ఏకగ్రీవంగా అమోదింపబడెను.

చాలెంజి!   చాలెంజి!!

## రు 100 బహుమానము.

నేను కాళహస్తి నివాసినగుటచే వయస్సునందేమి, విద్యయందేమి అంతనిపుణత నాయందు లేదని నాకు తెలిసియు, నాగురువుగారి ఆశీర్వాదమువల్ల మూడువిధముల ప్రశ్నల్లో ఛాలంజి చేయగల్గితిని.

నన్ను ప్రేమించు వారప్రముఖులు కోరు ప్రశ్నలకు నేచెప్పు జవాబులు సరికాకపోయినను జరుగకపోయినను రు 100—0—0 బహుమానము ఇవ్వబడును.

1937 సం॥ ఫిబ్రవరినెల తే 13, 15 దులలో జమీన్‌రైతులో వోకమహనీయునిచే ప్రచురింపబడియున్నది.

ప్రస్తుతములో నేను యీ నెల్లూరుపురములో జమీన్‌రైతు ప్రెస్‌వద్ద రెండు మాసములవరకు ప్రతి ఆదివారమునుండి మంగళవారము సాయంత్రము వరకు విశ్వేసి మూడుదినములు వుండదలచి నన్ను ప్రేమించు వారప్రముఖులకు నాస్వల్ప విద్యను వెల్లడిచేయగల్గితిని.

తే 19—9—37 ది ఆదివారమునుండి వచ్చియుండెదను.

### ప్రశ్నల వివరము.

(1) టెలిఫోన్ శబ్దముతోపాటు చెవిలో వినబడుట:- ఒక తెల్లకాగితమును గోడకు అంటించి అందుపై ఒకబొమ్మ ఆకారమును అగుపడులాగుచేసి ఆకాగితము ముందు ప్రశ్న కోరువారిని కూర్చుండబెట్టి వారుకోరు ప్రశ్నలకు జవాబు చెవికి 24 నిమిషములు పైశబ్దములో వినబడునట్లు చేయుట.

ఇందుకు చార్జీ రు 25—0—0.

(2) ఒకస్థలములో శుభ్రముచేసి అచ్చట ఒక పీటవైచి దానిపై స్తాంబాళమువుంచి అందులో నీరుపోసి ప్రశ్నకోరువారు తెలుపు నూతన కాగితములలో చేవ్రాలతోటి అచ్చటవుంచి ఒక కాగితములోనే చేయబడు యంత్రములో ప్రశ్నకోరువారు అముగ్గులో ప్రశ్నలువ్రాసి ఆపీట క్రిందనుంచి తదుపరి నూతనకాగితములు ఒకటొకటి నీళ్లలో వేయబడును. వీరు కోరినప్రశ్నలకు జవాబులు ఆకాగితముపై అక్షరములుగా ఏర్పడి కాలపరిమితి కాలము వుండుట.

5 ప్రశ్నలకు జవాబు:— రు 1—9—0.

„ విపులముగా:— 1-9-0 + 0-12-6.

5 ప్రశ్నల పైబడి 15 ప్రశ్నల వరకు విపులములసహా:— 3-2-0 + 0-6-3.

విపులముల సహా:—

నేనుండుస్థలమునుండి 300 మైళ్లదూరమువరకు ప్రశ్నకోరువారు స్వయముగా ప్రశ్న చూడదలచిన జవాబులువచ్చుట.

5 ప్రశ్నలకు విపులములతోసహా:— రు 6-4-0.

5 మొదలు 25 వరకు:— 12-8-0.

ఇందులో కనిపింపగలిగినవి చూచుటకు విచిత్రముగా వుండును. ప్రజలు మెస్మరిజమ్ అనియు, మరి యేవిధముగా భావించినను జవాబులు సరిలేక, జరుగనియెడల రు 100 బహుమానము ఇవ్వబడును.

ప్రస్తుతము నాయుడుపేటలో కాపురము. ఇది మొదలు వాస్తవ్యగామము. కా పు ర స్తు ద వయ్యెదను.

ఇట్లు విధేయుడు,

కొండ్రాపిచ్చయ్య కొమార్డు, రామయ్య

కస్తాలవీధి,

కాళహస్తి,

చిత్తూరుజిల్లా.

నానా దేశముల ఫిల్ముపోటీలో భారతదేశపు ఫిల్ముకు కాంస్యపతకము బహుమతి యివ్వబడెను.

* * *

మదరాసు కార్మికశాఖామంత్రి గా॥ వి. వి. గిరి రాష్ట్రమందలి నిరుద్యోగుల సంఖ్యను కనుగొనుటకు ప్రయత్నించుచున్నారు. ముందుగ మలబారు, తిరునల్వేలి, అనంతపురం, చిత్తూరు, సేలం, విశాఖపట్నం జిల్లాలలో లెఖలు తీయబడును.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 415/37. E. A. 599/37.

O. S. No. 683/33.

సముద్రం పెంచలశెట్టి ... వాది.

ఎదిరి.

పెనుబల్లి పెంచలనాయుడు ... ప్రతివాది.

యీ నెంబరు ప్రతివాదికి యిందువల్ల తెలియచేయునది యేమనగా:—

యీ నెంబరు వాది మీమీద పొందియుండే యీ నెంబరు డిక్రీనిబట్టి వారంటు అములు జర్పించుటలో మీకురావున్న పర్యాయములు ఈ నెంబరున జారీకావలసిన యాలం నోటీసున్నూ, పాటనోటీసున్నూ మీకుపంపినను మీరు తీసుకొనక కాలయాపనచేయుచూ యున్నారనిన్నీ అట్టివాటి విషయములుగా మీ ఆక్షేపణ తెల్పుకొనుటకు 25-9-37 తేదికి వాయిదా వేయబడియున్నదనిన్నీ ఆరోజు మీరు యీ కోర్టుకు హాజరయి మీకు గల ఆక్షేపణలు తెల్పుకొనని యెడల మీపరోక్షమందున ఆరోజున తీరుమానించబడునని తెల్పడమైనది.

ఎం. వి. సుబ్బరావు బి.ఎ.బి.ఎల్.

అడ్వకేటు, ప్లీడరు.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

స్మాలు నెం 168 of 1937.

పుచ్చలపల్లి వెంకటసుబ్బారెడ్డి ... వాది.

ఎదిరి

గండవరం వెంకటసుబ్బారెడ్డి ... ప్రతివాది.

వాది ప్రతివాదిమీద సదరు నెంబర్లు తెచ్చిన దావా నోటీసుకుగాను 25-9-37 తేదీకి వాయిదా వేయబడియున్నది. సదరు వాయిదాకు ప్రతివాది హాజరై తనకు ఆక్షేపణ వుండినట్లయిన అట్టి ఆక్షేపణ తెల్పుకోవలయును. లేనియెడల ప్రతివాది పరోక్షమున విచారించి సదరు దావా తీర్మానించబడునని తెల్పుకొనేది.

పి.వి. కృష్ణయ్య, బి.ఎ.బి.ఎల్. ప్లీడరు.

వాది-వకీలు.

జమీన్ రైతు ముద్రణాలయము, పత్రిక కార్యాలయము, తే 11-9-37 దీ గాంధిచౌకు నుండి దండుమారివీధిలో డోరు నెం 92 రు. ఇంటికి మార్చబడును.

—మేనేజరు.


Printer, Publisher and Editor—N V. Rama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk, Nellore.